క్లుప్తంగా

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

భువనగిరిటౌన్ : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన మత్స్యకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటైన 100రోజుల్లోనే ప్రభుత్వం ఫిషరీస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. చేయి గుర్తుపై ఓటేసి తన ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మత్స్యకార సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌పీసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్

భూదాన్‌పోచంపల్లి : హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ (హెచ్‌ఆర్‌పీసీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చేరాల ప్రకాశ్‌ను నియమిస్తూ సోమవారం ఆ సంఘం జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ జ్ఞానసుందరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చేరాల ప్రకాశ్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శివకుమార్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పెయింటర్స్ అసోసియేషన్ కమిటీని సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోరుగంటి పెద్ద శివకుమార్, ఉపాధ్యక్షుడిగా పేడికంటి విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా గోరుకంటి శివ, కార్యదర్శిగా గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా గంజి రామ్, కోశాధికారిగా గంగదారి జంగయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, ప్రవీణ్, లింగస్వామి, రాము, కొయ్యడ సత్తి, జానీ, ఉపేందర్, హరీష్, బుచ్చయ్య, అనిల్, శేఖర్ ఎన్నికయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : మండలంలోని అనాజీపురం కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా బీసు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బర్రె కిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా కె.పద్మారెడ్డి, కార్యదర్శిగా మదూరి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా బండ శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డెంకల నరేష్, మెరుగు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీసు శ్రావణ్, సహాయ కార్యదర్శిగా మాతంగి భాస్కర్, కార్యదర్శిగా శాఖాపురం మల్లేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు, మేక మృతి

గుండాల : విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు .. ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు గ్రామంలో విద్యుత్ తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. ఈ క్రమంలో గ్రామానికి చెందిన నత్తి కృష్ణ తన గేదెలను సోమవారం మేతకు తీసుకెళ్తుండగా రెండు గేదెలు విద్యుత్ తీగలను తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాయి.అదేవిధంగా పాచిల్ల గ్రామానికి చెందిన రైతు కంబాల కుమార్‌కు చెందిన మేక మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది.

కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

రామన్నపేట : మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన వివిధపార్టీల నాయకులు సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో నకిరేకల్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మేడి సంతోష్, గట్టు రమేష్, గట్టు శ్రీనివాస్, పరశురాములు, మత్స్యగిరి, ఉపేందర్, అశోక్, నరేందర్, సైదులు, రవి, శివ, స్వామి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మదూరి జ్యోతీ, గుండాల సతీష్, ఇట్టె ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

భువనగిరిటౌన్ : మతోన్మాద, కార్మిక వ్యతిరేక బీజేపీని చిత్తుగా ఓడించాలని సీఐటీయూ ఆల్ ఇండియా కోశాధికారి ఎం. సాయిబాబా కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి సీఐ టీయూ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఐటీయూ మద్దతు ఎండీ జహంగీర్‌కే అని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, గాడి శ్రీను పాల్గొన్నారు.

సీపీఎంను గెలిపించాలి

భువనగిరిటౌన్ : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఓడించి సీపీఎంను గెలిపించాలని సీపీఎం జాతీయ నాయకుడు సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన భువనగిరి నియోజకవర్గ బాధ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు. నాయక్, ఆశలత, మాధవి, రాములు, మాయ కృష్ణ , లింగారెడ్డి, లావుడియా రాజు, అంజయ్య, ప్రసాదం విష్ణు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే సంప్రదించండి : ఏఈ

చౌటుప్పల్ : వినియోగదారులు విద్యుత్ ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా సంప్రదిస్తే సహకరిస్తామని ట్రాన్స్‌కో ఏఈ సతీష్ తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ సమస్య ఎదురైనా 7901099560 నంబర్‌ను సంప్రదిస్తే సమస్య పరిష్క రిస్తామన్నారు.

వైకుంఠధామం పూర్తయ్యేదెప్పుడో?

- బిల్లులు రాక నిలిచిన నిర్మాణ పనులు
- ఆఖరి మజిలీకి తప్పని ఇబ్బందులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన వైకుంఠధామం నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో ఎవరైనా చనిపోతే దహనసంస్కారాలు చేసేందుకు వారి బంధువులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కేంద్రంలో 13వేల పైచిలుకు జనాభా, 4200 గృహాలు ఉన్నాయి. అయితే పట్టణంలో ఉన్న పట్టణంలోని హిందూ శ్మశానవాటిలోనే ఎక్కువగా దహనసంస్కారాలు నిర్వహించేవారు. గత ప్రభుత్వం ఈ హిందూ శ్మశానవాటికలో ఆధునిక హంగులతో వైకుంఠధామం నిర్మించేందుకు స్పెషల్‌ఫండ్ కింద కోటి రూపాయలను మంజూరు చేసింది. దీంతో ఏడాదిన్నర క్రితం నిర్మాణ పనులను చేపట్టారు. కానీ చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. నిర్మాణ పనులు మొదలు పెట్టి, పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు ప్రస్తుతం మార్కండేయ కాలనీ సమీపంలో పత్రె కాలువ వద్ద మెయిన్ రోడ్డు పక్కన దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. అక్కడ నీరు, నిలువ నీడ, కరెంట్ తదితర కనీస సౌకర్యాలు లేవు. ఫలితంగా ఎవరైనా చనిపోతే దహనసంస్కారాలు చేయడానికి.. వారి బంధువులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు తప్పడం లేదు.



అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు



స్టోర్ రూమ్ వద్ద పెరిగిన కంపచెట్లు

40శాతమే పూర్తయిన పనులు

మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన వైకుంఠధామం పనులు 40శాతమే పూర్తయ్యాయి. రెండు బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు, రెండు వెయిటింగ్ హాళ్లు, పూజా మండపం, 8 టాయ్‌లెట్లు, కట్టెలు భద్రపరిచే గది, ఆఫీస్ రూమ్, ప్రహరీ, ఫుట్‌పాత్, గ్రీనరీ, లైట్లు, స్నానాలు చేయడానికి నీటి సౌకర్యం, నల్లాలు ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పటి వరకు కేవలం కట్టెలు భద్రపరిచే గదితో పాటు బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు, వెయింటింగ్ హాలు స్లాబ్ పనులు వరకు మాత్రమే పూర్తయ్యాయి. ఏడాది కాలంగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో వైకుంఠధామం పరిసరాలు కంపచెట్ల నిండిపోయి అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వైకుంఠధామం పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మున్సిపల్ కేంద్రంలో శ్మశానవాటిక లేకపోవడంతో ఎవరైనా చనిపోతే దహనసంస్కారాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత్యంతరం లేక కొందరూ పత్రెకాలువ వద్ద దహన సంస్కారాలు చేస్తున్నారు. పట్టణ కేంద్రంలోని హిందూ శ్మశాన వాటికలో నిర్మాణంలో ఉన్న వైకుంఠధామం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

– బండి రాముగౌడ్, భూదాన్‌పోచంపల్లి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

రామన్నపేట : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికి దేవుళ్లపై ఒట్లు పెడుతున్నాడని విమర్శించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకుడు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, సుధీర్‌బాబు, బందెల రాములు, నీల దయాకర్, మాధవరెడ్డి, బలరాం, శ్రీనివాస్, అశోక్, చాంద్, సాయి, వెంకటేశం, మల్లేశం, సంతోష్, ముత్తయ్య, శ్రీనివాస్, అల్లయ్య, శ్రీధర్, ప్రవీణ్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రైతులకు అండగా ఉంటాం

అడ్డగూడూరు : అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, అండగా ఉంటామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఈదురు గాలులకు కూలిపోయిన మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన మేడబోయిన లింగయ్యకు చెందిన కోళ్ల షెడ్డును సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి తో జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతుకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఆయన పలువురు నాయకులు, రైతులు ఉన్నారు.



మానాయికుంటలో కూలిన కోళ్ల షెడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నాతాళ్లగూడెం, సంగం, వర్కట్‌పల్లి, గోకారం, గొల్లపెల్లి, నాగారం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అనంతరం మండలంలోని దాసిరెడ్డిగూడెంకు చెందిన కొమురెల్లి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాశం సత్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, గుణ్‌జం లక్ష్మారెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్ ,పబ్బు ఉపేందర్ బోస్, నోముల మల్లేష్, బెలిద నాగేశ్వర్, సామ రాం రెడ్డి, బతిని సహదేవ, పల్లెర్ల సుధాకర్, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగురవేయాలి

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

మోటకొండూర్: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగురవేయాలి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో పలు గ్రామాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, లింగాల శ్రీకర్‌రెడ్డి, గుజ్జు యుగేందర్‌రావు, బొట్ల యాదయ్య, పైళ్ల సత్యనారాయణరెడ్డి, దూదిపాల రవీందర్‌రెడ్డి, ఆడెపు విజయ, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, వేముల పాండు, మంత్రి రాజు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఆలేరురూరల్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కన్నీళ్లు మిగిలాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. క్యామ మల్లేషం గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త గుజ్జ యుగేందర్‌రావు, గంగుల శ్రీనివాస్, మొగులుగాని మల్లేషం, దొంతిరి సోమిరెడ్డి, రామనర్సయ్య, కిష్టయ్య, కందుల శంకర్, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఆరె మల్లేషం, అయిలి కృష్ణ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు , పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్ : మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

గుడుంబా తయారీదారులకు జరిమానా

సంస్థాన్ నారాయణపురం: గుడుంబా తయారు చేస్తున్న మర్రిబావితండాకు చెందిన మెగావత్ సుజాత, పొర్లగడ్డతండాకు చెందిన అంగోతు దూద్య, ముడావత్ బుజ్జిలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ బాలజీ, ఎస్ఐ శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో గుడుంబా తయారు చేస్తుండడంతో బైండోవర్ చేసినప్పటికీ మారకుండా, బైండోవర్ నిబంధనలు ఉల్లఘించి మళ్లీ తయారు చేస్తుండడంతో జరిమానా విధించామన్నారు. ముగ్గురి నుంచి రూ.1.50 లక్షల వసూలు చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ప్రధానోపాధ్యాయుడు అగ్గిరాములుతో పాటు పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, మల్లేష్, నర్సింహ, అరుణ, విమల, స్వప్న, లక్ష్మీ, బీరయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1973 - 74 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి, లక్ష్మీనర్సింహ రెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథ శాస్త్రి, రాములు, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వర్లు, శ్రీరాములు, సుజాత, రంగా రెడ్డి, యాకామ్ రెడ్డి, మర్రయ్య పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

తుర్కపల్లి: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్ర జలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డితో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకుల అవినీతిని బయట పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ చామల కిరణ్‌కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ వనజహన్మంత్‌రెడ్డి, రాజయ్య, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్, జగదీష్, సత్యనారాయణ, రాజరారాం నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిల్లాపురం ఎంపీటీసీ కరెంటోత్ విజయ, దశరథ, ఏర్పుల సుదర్శన్, విజయ్‌కుమార్, రాంరెడ్డి, గోపరాజు భిక్షం ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచంద్‌రెడ్డి, ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, ఐలయ్యయాదవ్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలో చేరుతున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో జరిగిన బహిరంగ సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శులు చందుపట్ల వెంకటేశ్వరరావు, నరోత్తమ్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఆలె నాగరాజు ఉన్నారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.

గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతా

- సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్

చౌటుప్పల్ : ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంటులో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకనవుతానని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. డబ్బు సంచులతో వచ్చే రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో టి.జ్యోతి, పైళ్ల ఆశయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, ఆనగంటి వెంకటేశం, వెంకటేశం, అంతటి అశోక్, సంజీవరెడి కిష్టయ్య, మోహన్, లింగస్వామి, స్వామి, సబిత, రాజు, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెం, ఇందిరమ్మ కాలనీలో సోమవారం సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, మాధవి,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, చింతల శివ, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, కొత్త లక్ష్మయ్య, అంజయ్య, మారన్న, మల్లేష్, అజయ్ బాబూ, రెడ్డి మల్లేష్, రఘు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాల్టి పరిధిలోని బుజిలాపురం గ్రామంలో, మండలంలోని ముశిపట్ల గ్రామంలో సోమవారం సీపీఎం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింహ, చంద్రయ్య, పర్వతాలు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : పంతంగి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

వలిగొండ : సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాటూరు బాలరాజు, సిర్పంగి స్వామి, రవీందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాములు,వేముల జ్యోతిబసు పాల్గొన్నారు.

మోటకొండూర్: సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కల్లూరి మల్లేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొలగాని జయరాములు, కొల్లూరి ఆంజనేయులు, బోగ రమేష్, కొల్లూరి సుధాకర్, దుంప సుదర్శన్, విజయలక్ష్మి, పోచయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామంలో సీపీఎం నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జాహంగీర్, లింగయ్య, నర్సింహులు, బిక్షపతి పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం): మండలంలోని రాఘవాపురంలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, హనుమంతుల లింగయ్య, గోపయ్యచారి, మత్స్యగిరి, నర్మద్, వలీభాష తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి, చీమలకొండూర్, ముస్త్యాలపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, నోముల పరమేశ్వర్‌రెడ్డి, నల్లమాస రమేష్ గౌడ్, రాజేశ్వర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, కంచి మల్లయ్య, వెంకట్, పుట్ట వీరేష్ యాదవ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, కనికరపు రాము, నర్సోజి, నారి మల్లేష్ , కందరపు సురేష్ , శేఖర్, నారి బాలకృష్ణ ,రాసమల రాజు, నత్తి బాల స్వామి ,దేశపాక భాస్కర్ , శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేషను గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్ రెడ్డి, మర్రి అనిల్, సోమల్లు, గిరగాని శ్రీను, మల్లం అనిత, స్వరూపారాణి పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని అజీంపేట, కొండంపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బోడ వెంకటయ్య, వెంకటేశ్వర్లు , మహేంద్రనాథ్, సత్యం గౌడ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి, బేగంపేట, రాజాపేట గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు రాంరెడ్డి ఎడ్ల బాలలక్ష్మి, పల్లె సంతోష్ గౌడ్, తిరుమలేష్, జశ్వంత్, వీరేశం, రామచంద్రారెడ్డి, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

వలిగొండ : మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో సోమవారం గాంధీ గ్లోబల్ జ్ఞానప్రతిష్ఠాన్ వారి సౌజన్యంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతులమీదుగా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్రెడ్డి, కార్యదర్శి యానాల ప్రభాకర్రెడ్డి, స్కూల్ చైర్మన్ నరహరి, పాలకూర్ల వెంకన్న, వాకిటి రాంరెడ్డి కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన పాశం దక్షిత, నోముల లోహిత, రాచమల బాలాజీలను సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు తండ శ్రీశైలం, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు, పోతగాని మల్లేశం గౌడ్, బత్తిని ఉప్పలయ్య, భాషబోయిన పాపయ్య, పరకాల అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా సోమవారం వారంత తిరిగి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డిల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో యాదవ సంఘం డైరెక్టర్ జటంగి రాములు, చిర్రబోయిన రాములు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కె.సోంమల్లు, తాడూరి అనంతరెడ్డి, నంది కృష్ణారెడ్డి, ఎర్రోజు యశ్వంతాచారి తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

రామన్నపేట : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సూరం దినేష్, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిణీ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఊట్కూరి నర్సింహ, గోదాసు శిరీషాపృథ్వీరాజ్, జమీరొద్దిన్, జెల్ల వెంకటేశం, ఎండీ అబ్రహంకుమార్, వనం విఠల్, పున్న నారసింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, శివారెడ్డిగూడెంలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకటేశం, పాక జంగయ్య, దోటి కుమార్, బొడిగె శంకరయ్య, పాక రమేష్, సుర్వి వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ :భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బిళ్ల మురళి, చిరంజీవి, తిరుపతి, రవీందర్, ఎస్‌కె.జానిబాబు, లింగస్వామి, జాజుల శివ, అల్లి కృష్ణ, శ్రీకాంత్, శేఖర్, రాజు ఉన్నారు.

మోత్కూరు : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంతో పాటు పాడిచేడు గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వల్లందాస్ ధనమ్మ, అన్నెపు వెంకట్, మల్లేష్, అంజయ్య పాల్గొన్నారు.